## ఆటవీ సంపద పెంచడమే లక్ష్యంగా మొక్కలు నాటాలి

- బీజేపీ జిల్లా సీనియర్ నాయకుడు గున్నాల గోపాల్ రెడ్డి




మొయినాబాద్ మున్సిపాలిటీ జూన్ 14 (నగర నిజం) కనుమరుగైతున్న ఆడవులను సృష్టించి ఆడవితల్లిని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ భాధ్యత తీసుకోవాలని బీజేపీ జిల్లా సీనియర్ నాయకుడు గున్నాల గోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. తల్లికి వందనం కార్యక్రమంలో బాగంగా మొయినాబాద్ పురపాలక పరిధిలోని చిలుకూరు, హిమాయత్ నగర్, ఎనికేపల్లి గ్రామాల్లో శనివారం బీజేపీ నాయకులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా సీనియర్ నాయకుడు గున్నాల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ చెట్లు ఉండడం వల్ల వర్షాలు అధికంగా కురుస్తాయని.. రైతులు ఎంతో ఆశలతో పండించే పంటలకు అధిక దిగుబడి వస్తుందని ఆనందం వ్యక్తం చేస్తారాని అభిప్రాయపడ్డారు. దీనిని ప్రతి ఒక్కరూ గమనించాలని సూచించారు. తల్లికి వందనం కార్యక్రమంలో బాగంగా మన తల్లి మరియు ఆత్మీయుల పేరు మీద మొక్కలు నాటి చెట్లుగా ఎదిగేంత వరకు కృషి చేయాలని సూచించారు. బీజేపీ అధ్వర్యంలో ఇంతటి మంచి కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడమే కాకుండా అవి చెట్లుగా ఎదిగేంత వరకు వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని కూడా గోపాల్ రెడ్డి సూచించారు. అటవీ సంపద పెంచడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మంచిరేవుల శ్రీరాములు ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ సహదేవ్ గౌడ్, మొయినాబాద్ మున్సిపల్, రూరల్ అధ్యక్షులు మదాపురం శ్రీకాంత్, దారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, అప్పొజిగూడ మాజీ సర్పంచ్ రాజు, వడ్ల కృష్ణ చారి,మహేందర్, శాంతియువజన సంఘం అధ్యక్షుడు బుర్రకాయల నరేష్, ప్రశాంత్ గౌడ్, జల్లెల రవి, నూనె మురళి, రాజు, మండల కార్యదర్శి విక్రమ్ రెడ్డి, విలేజ్ అధ్యక్షుడు యాదగిరి, మహేష్ చారి,మల్లారెడ్డి, మధుసూదన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## తనను నమ్ముకున్న వారికి న్యాయం చేసే నాయకుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- అన్న అంటే నేనున్నానంటూ ఆదుకునే ప్రజా సేవకుడు



ఖమ్మం: జూన్ 14,( నగర నిజం బ్యూరో ):నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్న మనందరి ఆత్మీయ బంధువు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఒక్క ఖమ్మం జిల్లాలోనే కాదు రాష్ట్రంలో నే ఈపేరు తెలియని వారు ఉండరు.రాష్ట్రంలో కీలక మంత్రి గా ఉండి కూడా తన సొంత నియోజకవర్గం పాలేరు లో నిత్యం పర్యటిస్తూ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలతో పాటు కార్యకర్తల కుటుంబం లో ఏదైనా శుభ,అశుభ కార్యక్రమం జరిగితే వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి యోగ క్షేమాలు అడిగే నాయకుడు మన మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి .ఒకపక్క ప్రభుత్వం ద్వారా అందించే సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందిస్తునే తన వంతుసాయం గా పి ఎస్ ఆర్ ట్రస్టు ద్వారా జిల్లా వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్న మంచి మనిషి. అందరిని ఆప్యాయంగా అన్న,అక్క అంటూ పలకరిస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ పరిష్కరిస్తున్న మన నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి నియోజకవర్గానికి 18 నెలల్లోనే వేల కోట్ల రూపాయలు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేయిస్తున్న నాయకులు ఆయన.నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తు పాలేరు ప్రజలకు పెద్ద కొడుకైనాడు.భూభారతి చట్టం,ఇందిరమ్మ ఇళ్ల ద్వారా రైతులు,పేదవారి కళ్ళలో ఆనందం నింపిన నాయకులు మన పొంగులేటి శ్రీనన్న.శ్రీనన్న అంటే ఒక భరోసా ఒక నమ్మకం, పాలేరు ప్రజల కోసం నిత్యం పరితపించే నాయకులు మన రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి .శ్రీనన్న లాంటి నాయకుడే తమకు కావాలని పాలేరు ప్రజల కోరిక.

## ఎదులాపురం మున్సిపాలిటీ ముఖ్యనాయకుల సమావేశంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ. దుర్గా ప్రసాద్.



ఖమ్మం: జూన్ 14, ( నగర నిజం బ్యూరో ): ఖమ్మం లోని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం లో ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 32 వార్డ సంబంధించి ముఖ్య నాయకుల సమావేశం లో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్,క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి,నియోజక ఇంచార్జి శ్రీనివాస్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎదులాపురం మున్సిపాలిటీ లో కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా ఎలా ముందుకు వెళ్ళాలి అలాగే స్థానిక సంస్థల ఎన్నికలను ఎలా ఎదుర్కోవాలి అని వారు ముఖ్య నాయకులకు సలహాలు మరియు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మద్దులపల్లీ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్,రషీద్,తమ్మినేని.నవీన్, గోనె భుజంగ రెడ్డి, ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## నేడు పాలేరు నియోజకవర్గ ముఖ్యనాయకులతో మంత్రి పొంగులేటి సమావేశం



ఖమ్మం: జూన్ 14, ( నగర నిజం బ్యూరో ):తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఈనెల 15న ఆదివారం పాలేరు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ మేరకు క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. పర్యటనలో భాగంగా ఉదయం 09.30గంటల నుంచి మధ్యాహ్నం 02.00గంటల వరకు పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో వేరువేరుగా సమావేశమవుతారని తెలిపారు. కావున ఆయా మండలాలకు చెందిన ముఖ్యులంతా సకాలంలో హాజరు కావాల్సిందిగా కోరారు.

## రక్తదానం మహాదానం : రాముద్రి గోవింద రావు



బొబ్బిలి జూన్ 14 (నగరనిజం న్యూస్ ) ప్రమాదానికి వ్యక్తి రక్త పంచడం పునర్జన్మకు చల్లని దీవెనలాంటిదని, ప్రజా సంకల్ప వేదిక చైతన్య కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాముద్రి గోవింద రావు అన్నారు.ప్రపంచ రక్తదాన దినోసత్సవం సందర్బంగా మాట్లాడుతూ ప్రాణ రక్షణ సామాజిక సేవ విశి క్తణ ఇలా మానవ ప్రాణ దాతలు సాటి మనిషి తన వంతు భాద్యతగా గుర్తించాలన్నారు. అలుపెరగని స్పృహా తో విదిగా పాటించి రక్త దాత దినోసత్సవం జరుపుకొని ప్రతి ఒక్కరిలో నూతనోత్సవం నింపాలని, ప్రపంచ రక్తదాతకు వందనం తెలిపారు.

# ప్రపంచ రక్తదాన దినోత్సవం




- శ్రీ బాలాజీ నర్సింగ్ హెూమ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం
- రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి..
- రక్తదాన శిబిరంలో 50 మందికిపైగా పాల్గొన్న దాతలు..
- రక్తదానం చేసిన డాక్టర్ సునీత సంపత్ కుమార్ దంపతులు

నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 14:::ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా శనివారం వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని శ్రీ బాలాజీ నర్సింగ్ హెూమ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 50 మందికి పైగా పాల్గొని రక్తదానం చేశారు. డాక్టర్ సునీత సంపత్ కుమార్ దంపతులు రక్తదానం చేశారు. అనంతరం డాక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ.. సమాజంలో రక్తదానం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసి, ప్రాణాలను కాపాడేందుకు ముందుకు రావడం సంతోషకరమని అన్నారు.ఈ శిబిరంలోతాండూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డె శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు రవి కుమార్, శ్రీకాంత్ , నాయకులు పట్లోళ్ల నర్సిములు, రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.

## నలుగురు గర్వించే స్థాయిలో ఉండాలనేది మా నాన్న ఆశయం



మొయినాబాద్,జూన్ 14 (నగర నిజం): నలుగురు గర్వించే స్థాయిలో ఉండాలని మా నాన్న అనేవారు. మాది పూర్తిగా వ్యవసాయ కుటుంబం. యాదవులైనప్పటికి కుటుంబ పోషణలో గెదేలు పాల ఉత్పత్తితో మా నాన్న ఎంతో చదివిస్తు కృషి చేశారు. వ్యవసాయం చేస్తూ మమల్ని బాగా చదివించి ఉన్నత స్థాయిలో ఉండాలని ఆశించారు. తన లాగా వ్యవసాయం చేయకుండా బాగా ఎదగాలని మంచి ఆలోచనతో స్థిరపడాలని బావించే వారు. అందుకే మా నాన్న ఎంతో కష్టించినన్ను చదివించారు. ఆరోజులు నేటికి జ్ఞాపకాలుగా మిగిలాయి. మా ఊరు హిమాయత్ నగర్ లో ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నాను. ఆ తరువాత నడుచుకుంటూ అజీజ్నగర్ జిల్లా పరిషత్ పాఠశాలకు ప్రతి రోజు మూడు కిలోమీటర్లు నడచుకుంటూ 6 నుంచి 10వ తరగతి వరకు చదివాను. ఆ తరువాత మా నాన్న చేస్తున్న పాల వ్యాపారం, వ్యవసాయాన్ని ఆర్థికంగా తీసుకోని ఆయన అడుగుజాడల్లో నడుస్తూ నన్ను ఉన్నత విద్యను చదివించేందుకు హైదరాబాద్ వంపించారు. నగరంలోని బాబు జగ్జీవన్రామ్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేశాను. రాజకీయంలో ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో మంచి ప్రజలను భవిష్యత్తుగా తీసుకురావడానికి తలపించాను. అందుకే నేను హిమాయతనగర్ గ్రామంతో పాటు మొయినాబాద్ మండలంలో నాయకుడిగా కొనసాగుతున్నాను. ఆనాటి నుంచి ఇప్పటి వరకు బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నాను. అంతకు ముందు యువజన సంఘంలో తోటి యువకులతో గ్రామంలో అనేక శ్రమదానాలు, ఇంటింటికి తాగునీరు, ఉచితంగా ట్యాంకర్ల ద్వారా దాదావు వది సంవత్సరాల పాటు హిమాయత్నగర్ ఎన్కెపల్లి గ్రామాలకు అందించడం జరిగింది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు గుర్తించి ఆదరించి హిమాయతనగర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ రిజర్వేషన్ రావడంతో మాసతీమణి మంజాలను ఎన్నికల్లో నిలవడంతో అధిక మెజార్టీతో గెలుపొందాము. ప్రజలు ఆదరించి అభిమానించారు. ఇందుకు కారణం ఆనాటి మా నాన్న నన్ను ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశించడంతోనే మండల స్థాయిలో హిమాయత్నగర్ గ్రామ సర్పంచ్గా ఎదగడం ఎంతో సంతోషంగా ఉంది. నేడు ఫాదర్స్ డే ఉండడం ఎంతో ఆదర్శం.

## నృసింహుని భక్తులందరికీ లడ్డూ ప్రసాదం

- వారంలో ఆరు రోజులు పులిహోర పంపిణీ
- ప్రతి శనివారం లడ్డూ ప్రసాదం.. ట్రయల్ రన్ ప్రారంభించిన ఈవో వెంకట్రావు



యాదగిరిగుట్ట, జూన్ 14 (నఃగరనిజం న్యూస్ ): తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో మాదిరిగా భక్తులందరికీ శ్రీ స్వామి వారి ప్రసాదం పంపిణీ చేసే కార్యక్రమానికి శనివారం యాదగిరిగుట్ట శ్రీ నరసింహ స్వామి దేవస్థానం శ్రీకారం చుట్టింది. ట్రయల్ రన్ గా 100 కిలోల లడ్డూ ప్రసాదం పంపిణీని మధ్యాహ్నం ఆరగింపు దర్శనానంతరం కార్యనిర్వహణాధికారి ఎస్ వెంకట్రావు స్వయంగా అనువంశిక ధర్మకర్త బి నరసింహ మూర్తి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారంలో ఆరు రోజులు పులిహోర, శనివారం లడ్డూ ప్రసాదం పంపిణీ చేయాలని నిర్ణయించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, పూజారులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ పాలకవర్గాన్ని వెంటనే నియమించాలి


- బ్రాహ్మణ పరిషత్ పాలకమండలిలో శ్రీ వైష్ణవులకు 50 శాతం డైరెక్టర్ పదవులు కేటాయించాలి
- తెలంగాణ శ్రీ వైష్ణవ సంఘం రాష్ట్ర శాఖ ఆవిర్భావ సమావేశం లో డిమాండ్




హైదరాబాద్ జూన్ 14 (నగరనిజం న్యూస్ ) తెలంగాణ శ్రీ వైష్ణవ సంఘం రాష్ట్ర శాఖ ఆవిర్భావ సమావేశం హైదరాబాదులోని ఎల్బి నగర్ లో జరిగింది ఈ సమావేశానికి 28 జిల్లాల ప్రతినిధులు హాజరైనారు జూన్ 1న జరిగిన శ్రీ వైష్ణవ సేవా సమితి తెలంగాణ ఎన్నికలలో జరిగిన అక్రమాలు అవకతకలపై మరియు ఒంటెత్తు పోకడలపై సమావేశం తీవ్ర నిరసనను తెలిపింది రాష్ట్రంలో శ్రీ వైష్ణవుల సంక్షేమానికై గాను గ్రామ మండల జిల్లా స్థాయిలో సభ్యత్వాలు సేకరించి ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల నిర్వహించుకోవాలని సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. సంఘం నిర్మాణానికై పటిష్టతకై రాష్ట్ర శాఖకు తెలంగాణ శ్రీ వైష్ణవ జేఏసీ కన్వీనర్ గా పీచర కృష్ణ ను, తెలంగాణ శ్రీ వైష్ణవ సంఘం కన్వీనర్ గా డింగరి రవి లను సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. కన్వీనర్స్ తో పాటు 20 మంది సభ్యులను వెంకటాచారి, తిరువరంగం ప్రబాకర్,రవి కిరణ్, అరుణ, పవన్ కుమార్, సిహెచ్ రమణ, కృష్ణమాచార్యులు, వామలై వాపు రంగాచార్య, డింగరి మధు తదితరులు ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో యాదగిరి ఆచార్యులు లక్ష్మీనాథ ఆచార్యులు రామాచార్యులు తదితర పెద్దలు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ పాలకవర్గాన్ని వెంటనే నియామకం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. నూతనంగా నియామకం చేసే బ్రాహ్మణ పరిషత్ పాలకమండలిలో శ్రీ వైష్ణవులకు 50 శాతం డైరెక్టర్ పదవులు కేటాయించాలని సమావేశం డిమాండ్ చేసింది. దేవాదాయ శాఖలో రాష్ట్రవ్యాప్త ఆలయాలు ఆలయాల్లో సేవలందిస్తున్న అర్చక ఉద్యోగులకు సంక్షేమ నిధిని ఏర్పాటు చేయడం పట్ల సమావేశం వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసే ఇందిరమ్మ గృహాలలో శ్రీ వైష్ణవులకు అందిస్థాయిలో 10 శాతం ఇండ్లు కేటాయించాలని సమావేశం డిమాండ్ చేసింది. కన్నప్ప సినిమాలో పిలక గిలక సన్నివేశాలను తొలగించి బ్రాహ్మణ, శ్రీ వైష్ణవులకు మంచు మోహన్ బాబు క్షమాపణ చెప్పాలని సమావేశం డిమాండ్ చేసింది.

# ప్రజాస్వామ్యంలో ఎన్నికలు కీలకం

- ప్రతి స్థాయిలో ఈ ఎన్నికలు సమయానికి అనుగుణంగా జరగాలి
- కేంద్ర ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణతో సంబంధం లేదు.
- ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలు లేట్ కావడం వల్ల తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర నష్టం
- ఎన్నికలు జరగకపోవడం వల్ల రూ. 1514 కోట్లు నిధులు నిలిచిపోయాయి.
- రాష్ట్ర ప్రజలు ఈ నష్టాన్ని భరించాల్సి వస్తోంది.
- గతంలో 14వ ఆర్థిక సంఘం కింద రావలసిన రూ. 800 కోట్ల బకాయిలు కూడా పెండింగ్‌లో ఉన్నాయి.
- ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని, వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని
- భువనగిరి మాజీ ఎంపీ డా. బూర నర్సయ్య గౌడ్ డిమాండ్



హైదరాబాద్ జూన్ 14 (నగరనిజం న్యూస్ ) : ప్రజాస్వామ్యంలో ఎన్నికలు కీలకమని, ప్రతి స్థాయిలో ఈ ఎన్నికలు సమయానికి అనుగుణంగా జరగాలని కేంద్ర ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణతో సంబంధం లేదని భువనగిరి మాజీ ఎంపీ డా. బూర నర్సయ్య గౌడ్ పేర్కొన్నారు. శనివారం పార్టీ రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలు లేట్ కావడం వల్ల తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర నష్టం ఎన్నికలు జరగకపోవడం వల్ల రూ. 1514 కోట్లు నిధులు నిలిచిపోయాయి.రాష్ట్ర ప్రజలు ఈ నష్టాన్ని భరించాల్సి వస్తోంది.గతంలో 14వ ఆర్థిక సంఘం కింద రావలసిన రూ. 800 కోట్ల బకాయిలు కూడా పెండింగ్‌లో ఉన్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని, వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనిభువనగిరి మాజీ ఎంపీ డా. బూర నర్సయ్య గౌడ్ డిమాండ్ చేసారు.ప్రజాస్వామ్యంలో ఎన్నికలు కీలకం. అవి అసెంబ్లీ అయినా కావొచ్చు, పార్లమెంట్ అయినా కావొచ్చు, స్థానిక సంస్థలైన సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపాలిటీ ఎన్నికలైనా కావొచ్చు. ప్రతి స్థాయిలో ఈ ఎన్నికలు సమయానికి అనుగుణంగా జరగాలని అన్నారు.కాని..తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 18 నెలలు గడిచినా, ఇప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలపై స్పష్టత లేదు. రాష్ట్రంలో 12,769 మంది సర్పంచుల పదవీకాలం 2024 జనవరి 31న ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా 5,717 మంది ఎంపీటీసీల పదవీకాలం 2024 మే నెలలో ముగిసింది. ఇప్పటికీ ఈ స్థానాల్లో ఎన్నికలు జరగలేదు.538 మంది జెడ్పీటీసీలు, ఎంపీపీలు, జెడ్పీ చైర్ పర్సన్ల పదవీకాలం కూడా పూర్తయ్యి సంవత్సరం దాటిపోయింది.రాష్ట్రంలోని 130 మున్సిపాలిటీలలో 128 మున్సిపాలిటీల పదవీకాలం పూర్తై ఆరు నెలలు గడిచింది. అయినా ఇప్పటికీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కాలేదన్నారు.ఈరోజు స్థానిక సంస్థల ఎన్నికలు అనేవి భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-%ూ, 243-ఖ, 243గ్గూ% పరిధిలో ఉన్నాయి. ఈ ఎన్నికల నిర్వహణ పూర్తి స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత మరియు స్టేట్ ఎలక్షన్ కమిషన్ అధీనంలో ఉంటుంది.కేంద్ర ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణతో సంబంధం లేదు. ఇది పూర్తిగా రాష్ట్ర పరిధిలో ఉన్న అంశం.ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలు లేట్ కావడం వల్ల తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతోంది.రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు వంటి లోకల్ బాడీలకు అభివృద్ధి నిధులు ప్రధానంగా కేంద్ర ఫైనాన్స్ కమిషన్ ద్వారా వస్తాయి.ప్రస్తుతం 15వ ఆర్థిక సంఘం ద్వారా రాష్ట్రానికి రావలసిన రూ. 1514 కోట్లు నిధులు ఎన్నికలు జరగకపోవడం వల్ల నిలిచిపోయాయి. రాష్ట్ర ప్రజలు ఈ నష్టాన్ని భరించాల్సి వస్తోంది.అంతేకాక, గతంలో 14వ ఆర్థిక సంఘం కింద రావలసిన రూ. 800 కోట్ల బకాయిలు కూడా పెండింగ్‌లో ఉన్నాయి. ఇవి కూడా ఎన్నికల నిర్వహణ లేకపోవడం వల్ల విడుదల కాలేదు. ఇది రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాన్ని స్పష్టంగా సూచిస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని, వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిజెపి డిమాండ్ చేస్తోంది.ఎన్నికల్లో రిజర్వేషన్ నిష్పత్తి నిర్ణయించే అధికారం కూడా రాష్ట్ర ప్రభుత్వానిదే. స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఆ ప్రక్రియను అమలు చేస్తుంది.రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు ఎలా ఉండాలన్న దానిపై తుది నిర్ణయం తీసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. కానీ ప్రభుత్వం దీనిపై స్పష్టత ఇవ్వడంలో విఫలమవుతోంది.అసెంబ్లీ ఎన్నికల ముందు రాహుల్ గాంధీ గొప్పగా మాటలు చెప్పారు. బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చారు.కానీ ఆ హామీలు ఎటూ తీరకపోవడం, ఎన్నికలు జరగకపోవడం వల్ల అభివృద్ధి నిధులు నిలిచిపోవడం.. ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను చూపిస్తున్నాయి.అందువల్ల తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి, రాష్ట్రం నష్టపోకుండా చూడాలి.ఆర్టికల్ 243 (%ఖ), 243 గ్గ(), 243 (ూ%) ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి హక్కు, బాధ్యత. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి ఎటువంటి పాత్ర లేదు.గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు వంటి స్థానిక సంస్థల అభివృద్ధికి కేంద్రం నిధులు కేటాయిస్తే, రాష్ట్రంలో ఎన్నికలు జరగకపోవడం వల్ల ఆ నిధులు పూర్తిగా వినియోగం కావడం లేదు.రాజ్యాంగం ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ఎంత ఉండాలో నిర్ణయించే హక్కు రాష్ట్ర ప్రభుత్వానిదే. అయితే ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలన్నది ఇంకా అమలు రూపం దాల్చలేదు.బీసీలకు రిజర్వేషన్ పెంచాలంటే 'ట్రిపుల్ టెస్ట్' ప్రకారం ు (1) కులగణన, (2) బీసీ కమిషన్, (3) డెడికేటెడ్ కమిటీ ఏర్పాటు చేయాలని సుప్రీం కోర్టు స్పష్టంగా పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం కేవలం ప్రకటనలు చేసి, పబ్లిక్‌కు వివరాలు మాత్రం వెల్లడించలేదు.ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై నెపం నెట్టాలని చూడటం తప్పుదారి పట్టించే చర్య అని అన్నారు.. ఇప్పటికైనా రాష్ట్రంలో బీసీ కులాల గణాంకాలను ప్రచురించాలని, రిజర్వేషన్లను అమలు చేసి ఎన్నికలు తక్షణమే నిర్వహించాలని బిజెపి డిమాండ్ చేస్తోంది.ఈ పరిస్థితుల్లో, ప్రతి రోజూ ఒక మంత్రి "ఇప్పుడు జరుగుతాయి", "తొందర్లో ఉంటాయి", "సంక్రాంతికి జరుగుతాయి" వంటి ప్రకటనలతో ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచి రోజులు రాబోతున్నాయి, తెలంగాణ ప్రజలకు శుభవార్త రాబోతోంది అంటూ చెవిలో పూలు పెడుతున్నారు. కానీ వాస్తవంగా ఎన్నికలపై ఎలాంటి నిర్ణయం లేదనే సంగతి స్పష్టమవుతోంది.అసలు సామాజిక న్యాయం గురించి మాట్లాడే రాహుల్ గాంధీకి చిత్తశుద్ధి ఉందా?రాహుల్ గాంధీ నిత్యం కులగణన గురించి మాట్లాడుతారు. కానీ అదే కాంగ్రెస్ పాలనలో ఉన్న కర్ణాటకలో 3 సంవత్సరాల క్రితమే కులగణన పూర్తయింది. ఇప్పటివరకు ఆ నివేదికను ఎందుకు బహిర్గతం చేయలేదు?కులగణన సరిగ్గా చేయలేకపోయాం, మళ్ళీ మొదలుపెడతాం అని చెబుతుండటమంటే.. మళ్ళీ ఎన్నికల సమయం వచ్చేంతవరకూ ప్రాసెస్‌ను లాగేస్తారా? ఇది ప్రజల్ని మోసం చేయడమే.గత 60 ఏళ్లలో దాదాపు 50 ఏళ్లు కాంగ్రెస్ పాలించింది. ఒక్కసారి అయినా బీసీని ముఖ్యమంత్రిగా చేసిందా? అని నర్సయ్య గౌడ్ ప్రశ్నించారు.తెలంగాణలో ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఒక్క బీసీని ఉపముఖ్యమంత్రిగా కూడా చేయలేకపోయింది.తెలంగాణలో కాంగ్రెస్ మంత్రివర్గంలో 14 మందిలో కేవలం ముగ్గురు మాత్రమే బీసీలు. అదే కేంద్ర మంత్రివర్గంలో 60% మంత్రులు ఎస్సీ, ఎస్టీ, బీసీలే.బిజెపి దేశంలో మొదటి సారి ఓ బీసీని ప్రధానిగా చేసింది. కానీ కాంగ్రెస్ చరిత్రలో అసలు సామాజిక న్యాయానికి చోటే లేదు. కాంగ్రెస్ పార్టీకి కులగణన ప్రక్రియ ఒక రాజకీయ ఆయుధంగా మారింది. హిందూ సమాజాన్ని చీల్చి, ఓట్ల కోసమే ఈ కులగణన నాటకం.రాహుల్ గాంధీ ఏదైనా మాట్లాడితే, అదే మాటలను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రతిరోజూ పునరావృతం చేస్తున్నారు. కానీ అనుసరించాల్సిన చర్యలు మాత్రం కనిపించడం లేదు.ప్రతిరోజూ ప్రజలకు తీపి కబురు అన్న పేరుతో పత్రికల్లో ప్రకటనలు వస్తున్నాయి. కానీ ఆ వాగ్దానాల అమలు మాత్రం లేదు. కాంగ్రెస్ పార్టీ రైతులకు రూ. 15,000 ఇస్తామని హామీ ఇచ్చింది. కాని ఇప్పటివరకు ఇచ్చింది తక్కువే.మూడు పంటల కాలానికి దాదాపు రూ. 33,750 కోట్లు ఇవ్వాల్సి ఉంది. ఇప్పటివరకు ఇచ్చింది కేవలం రూ.3,000 కోట్లలోపే.రైతు కూలీలకు వాగ్దానం చేసిన రూ.12,000 కూడా ఇప్పటివరకు ఇవ్వలేదు.కౌలు రైతులపై చట్టం లేదు, సర్వే లేదు. సుమారు 30-35 లక్షల మంది కౌలు రైతుల పరిస్థితి దారుణంగా ఉంది.వారికి బోనస్ లేదా కనీస హక్కులు కూడా ప్రభుత్వం ఇవ్వడం లేదు.వరదలు లేదా వర్షాల వల్ల పంటలు దెబ్బతిన్నా ప్రభుత్వం స్పందించట్లేదు.ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం వంటి పథకాలు కాంగ్రెస్ కార్యకర్తలకే అంటూ మంత్రులే వ్యాఖ్యలు చేస్తుండటం దుర్మార్గం. ఇది ప్రజా ధులను పార్టీ వినియోగానికి మళ్ళించడమే.18 నెలల తర్వాత కూడా ప్రభుత్వం "శాంపుల్ గవర్నమెంట్" స్థాయిలో ఉంది. మంత్రులు హెలికాప్టర్లలో తిరుగుతూ, అధిష్టానానికి సంచులు పంపడంపైనే దృష్టి పెట్టారు.ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదు. ప్రభుత్వం నెరవేర్చిన హామీల విషయంపై రాష్ట్ర ప్రభుత్వం వైట్ పేపర్ విడుదల చేయాలి.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలి.అదేవిధంగా రాష్ట్రంలో కులాల సర్వే ఫలితాలను బహిర్గతం చేయాలని బుర నర్సయ్య గౌడ్ డిమాండ్ చేసారు.

# యువత రాజకీయాల్లో పోటీ చేసి అభివృద్ధిలో భాగం పంచుకోవాలి

## మొయినాబాద్ మండల బీజేవైఎం నాయకుడు విజయగౌడ్



మొయినాబాద్,జూన్ 14 (నగర నిజం):యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి రాజకీయాల్లో వచ్చే ప్రతి ఎన్నికల్లో పోటి చేసి సమాజాభ్యుద్ధికి పాటుపడాలని మొయినాబాద్ మండల బీజేవైఎం నాయకుడు విజయగౌడ్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ నేడు రాజకీయాలు భ్రష్టుపట్టాయని అభివృద్ధి పట్ల ఎవరూ కూడా ఆలోచన చేయడం లేదని ఆరోపించారు. మొత్తం కల్తీ రాజకీయాలు తయారయ్యాయని పుటకో పార్టీలు మారుతూ ప్రజల విశ్వాసాలను నిలబెట్టుకోవడం లేదని అన్నారు. అందుకే యువత రాజకీయాల్లోకి వచ్చి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు మున్సిపాల్ ఎన్నికల్లో పోటీ చేసి అభివృద్ధి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని మంచి గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. అలాగే బీజేపీ అభ్యర్థుల గెలుపుకోసం కూడా పనిచేయాలని చెప్పారు. దేశాభివృద్ధికి యువతే కీలకమన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని రాజకీయాల్లోకి రావాలని మరోసారి విజయౌడ్ పిలుపునిచ్చారు.

# ఛత్తీస్ గడ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో మాదిరిగా వికలాంగులకు స్థానిక సంస్థల్లో నామినేటెడ్ పోస్టు ఇవ్వాలి

- పిసిసి ప్రతినిధుల బృందానికి వికలాంగుల నెట్ వర్క్ ప్రెసిడెంట్ నల్లగొండ శ్రీనివాసులు వినతిపత్రం



హైదరాబాద్ జూన్ 14 (నగరనిజం న్యూస్ )ఛత్తీస్ గడ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో మాదిరిగా వికలాంగులకు స్థానిక సంస్థల్లో నామినేటెడ్ పోస్టు ఇవ్వాలని వికలాంగుల నెట్ వర్క్ ప్రెసిడెంట్ నల్లగొండ శ్రీనివాసులు విజ్ఞప్తి చ్తేసారు. ఈ మేరకు శనివారం గాంధీ భవన్ లో జరిగిన ప్రజాపాలన కార్యక్రమం లో పిసిసి ప్రతినిధుల బృందం ఆయిల్ శీడ్స్కార్పొరేషన్చర్మెన్ జంగా రాఘవ రెడ్డి, పిసిసి వికలాంగుల చర్మెన్ వీరయ్య లను కలిసి వినతి పత్రం సమర్పించారు. మానిఫెస్టో హామీ ప్రకారం అప్పటి కాంగ్రెస్స్ ఛత్తీస్ గడ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో మాదిరిగా వికలాంగులకు స్థానిక సంస్థల్లో నామినేటెడ్ అవకాశాలు ఇవ్వాలని వినతి పత్రం లో పేర్కొన్నారు. ఛత్తీస్గఢ్ , రాజస్థాన్ ఇటీవల తమిళనాడు రాష్ట్రాల్లో అధికారిక గజెట్, బిల్లు చట్టాల ప్రతులను, మానిఫెస్టో కాపీని, చట్టంలోని ముఖ్య వివరాలనులి ఆమెకు అందించడం జరిగింది. ఇటీవల తమిళనాడులో కూడా ముఖ్యమంత్రి వికలాంగులకు స్థానిక సంస్థల్లో వికలాంగులకు రిజర్వేషన్లు ప్రకటన చేసిన వివరాలు కూడా సందర్భంగా వివరించారు. ఈ సందర్భంగా అన్ని వివరాలు అందిస్తూ, రాష్ట్రంలో 21 రకాల 20 లక్షల వికలాంగులు దాదాపు 80 లక్షల కుటుంబ సభ్యుల ఓట్ల ప్రభావం ఉంటుందని ఆమెకు వివరించారు. త్వరలో క్యాబినెట్ ఆమోదం, కానీ గజిట్, ఆదేశాలు చట్ట సవరణకి వెంటనే చర్యలు తీసుకోవాలని వికలాంగుల సంఘాల నెట్ వర్క్ వివరించారు. వెంటనే %జవీ% గారితో చర్చించి అధికారిక ఆదేశాలు ఇచ్చి తెలంగాణలో పంచాయితీ మున్సిపాలిటీ స్థానిక సంస్థల్లో మొత్తం 26000 వికలాంగులకు, ప్రత్యేకంగా మహిళలు 13000 మందికి రాజకీయ అవకాశాలు కల్పించాలని కోరారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వికలాంగుల వారి కుటుంబాల ఓట్లు దాదాపు 80 లక్షల మద్దతు ఉండాలంటే వెంటనే క్యాబినెట్ ఆమోదం, గవర్నర్ ఆర్డినెన్సు, ఆదేశాలు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కలిసిన వారిలో వికలాంగుల నెట్ వర్క్ ప్రెసిడెంట్ నల్లగొండ శ్రీనివాసులు గారు తో పాటు రాష్ట్ర వికలాంగుల సంఘం నాయకులూ గుత్తికొండ కిరణ్, మల్లికార్జున్, రమేష్ , జోకుశ్రీనూ, గోదా యశోద, నాగరాజు బృందం వారిలో ఉన్నారు.

# పిసిసి ప్రదాన కార్యదర్శిగా శమీం ఆగ



హైదరాబాద్ జూన్ 14 (నగరనిజం న్యూస్ )బీ పిసిసి ప్రదాన కార్యదర్శిగా సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు శమీం ఆగ నియమిర్తులైనారు. ఇటీవల ఏఐసిసి ప్రకటించిన తెలంగాణా రాష్ట్ర కార్య వర్గం లో పిసిసి ప్రదాన కార్యదర్శిగా ఆమెకు చోటు దక్కింది.ఈ సందర్భంగా శనివారం గాంధి భవన్ లో పిసిసి రాష్ట్ర అద్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిసి బోకే శాలువాతో ఘనంగా సత్కరించారు. శమీం ఆగ గత 30 సంవత్సరాల క్రితం పార్టి సామాన్య కార్యకర్తగా చేరి అంచెలంచలుగా ఏదుగుతూ నేడు పార్టి రాష్ట్ర ప్రదాన కార్యదర్శిగా నియమితులైనారు.గతం లో పార్టీ మీడియా ఇంచార్జ్ గా, పార్టీ మహిళా కాంగ్రెస్ వైస్ ప్రసిడెంట్ గా పార్టీ కి సేవలను అందించారు.తనకు ఈ పదవిని ఇచ్చిన ఏఐసిసి అద్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ,పార్టీ అధినేత రాహుల్ గాంధి, అందుకు సహకరించిన పార్టీ రాష్ట్ర అద్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రక్తదాతల దినోత్సవ సందర్బంగా గవర్నర్ చేతులమీదుగా మెమెంటోను అందుకుంటున్న డాక్టర్ లిల్లీ మేరి



హైదరాబాద్ జూన్ 14 (నగరనిజం న్యూస్ ) : ప్రపంచ రక్తదాతల దినోత్సవ పురస్కరించుకొని హైదరాబాదులోని రాజ్ భవన్ యందు జరిగిన ప్రపంచ రక్తదాతల దినోత్సవ వేడుకలలో గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా అత్యధిక (31) సార్లు రక్త దానము చేసిన డాక్టర్ పూదోట లిల్లీ మేరి, ప్రిన్సిపల్, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, కొడంగల్ కు మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమమునకు గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# అఖిలభారత సఫాయి కార్మిక సంఘం వైస్ చైర్మన్ గా జెల్లపల్లి నరేందర్

- నరేందర్ ను నియమిస్తూ ఆదేశాలు జారీ చేసిన జాతీయ అధ్యక్షుడు విజయ్ కుమార్



రాజేంద్రనగర్, జూన్ 14(నగరనిజం ప్రతినిధి):రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జెల్లపల్లి నరేందర్సఫాయి కార్మిక సంఘం జాతీయ ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు నరేందర్ ను జాతీయ ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ అఖిల భారతీయ సఫాయి కార్మిక సంఘం అధ్యక్షుడు విజయ్ కుమార్ శనివారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పనిలోని సాతంరాయి గ్రామానికి చెందిన దళిత సామాజిక వర్గానికి చెందిన జెల్లపల్లి నరేందర్ ప్రస్తుతం పీసీసీ ఎస్సీ సెల్ సీనియర్ ఉపాధ్యక్షుడు గా కొనసాగుతున్నారు. ప్రస్తుతం నరేందర్ ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. ఈ సందర్భంగా నరేందర్ జాతీయ ఎస్సీ ఎస్టీ కమీషన్ మాజీ సభ్యుడు, అఖిలభారత సఫాయి కార్మిక సంఘం అధ్యక్షుడు విజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. నరేందర్ మొదటి నుండి విజయ్ కుమార్ అనుయాయుడిగా కొనసాగుతూ వస్తున్నారు. ఈ నేపథ్యం లో నరేందర్ ను అఖిలభారత సఫాయి కార్మిక సంఘం ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ శనివారం నాడు అధ్యక్షుడు విజయ్ కుమార్ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన జెల్లపల్లి నరేందర్.... తనపై ఎంతో నమ్మకం ఉంచి అఖిలభారత సఫాయి కార్మిక సంఘం ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు జాతీయ అధ్యక్షుడు విజయ్ కుమార్ కు కృతజ్ఞతలు చెప్పారు. తనకు అప్పగించిన ఈ బాధ్యతలతో దేశవ్యాప్తంగా సఫాయి కార్మికుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని నరేందర్ హామీ ఇచ్చారు.

నగరనిజం
15 ఆదివారం,జూన్,2025

# హెడ్ కానిస్టేబుల్ విజయ్ కుటుంబానికి శంషాబాద్ జోన్ పోలీసుల ఆపన్న హస్తం

- శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్ చేతుల మీదుగా విజయ్ కుటుంబానికి 15 లక్షల వ్యక్తిగత ఆర్థిక సాయాన్ని అందజేసిన రూరల్ పోలీసులు
- ఇటీవల పెద్ద షాపూర్ వద్ద రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన హెడ్ కానిస్టేబుల్ విజయ్
- శంషాబాద్ జోన్ పోలీసులను ప్రశంసించిన డీసీపీ రాజేష్








రాజేంద్రనగర్, జూన్ 14(నగరనిజం ప్రతినిధి):రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ఓ హెడ్ కుటుంబానికి శంషాబాద్ జోన్ పోలీసులు ఆపన్న హస్తం అందించారు. ఈ మేరకు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన హెడ్ కానిస్టేబుల్ విజయ్ కుటుంబానికి 15 లక్షల వ్యక్తిగత ఆర్థిక సాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ మేరకు శనివారం నాడు శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్ చేతుల మీదుగా విజయ్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయాన్ని అందజేశారు పోలీసులు. రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన సహచర ఉద్యోగి, హెడ్ కానిస్టేబుల్ విజయ్ కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందుకు వచ్చిన శంషాబాద్ జోన్ పోలీసులను డీసీపీ రాజేష్ అభినందించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్ద షాపూర్ వద్ద ఇటీవల జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ మొబైల్ హెడ్ కానిస్టేబుల్ విజయ్ ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన హెడ్ కానిస్టేబుల్ విజయ్ కుటుంబాన్ని ఆదుకోవడానికి శంషాబాద్ రూరల్ పోలీసులు ముందుకు వచ్చారు. ఈ మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శంషాబాద్ జోన్ పోలీసులంతా ఏకమై వ్యక్తిగతంగా ఆర్థిక సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. కేవలం శంషాబాద్ పోలీసులే కాకుండా మొత్తం జోన్ పరిధిలో పనిచేసే పోలీసు సిబ్బంది ఆర్థిక సాయం చేసేందుకు ముందుకు వచ్చేలా సిఐ నరేందర్ రెడ్డి కృషి చేశారు.ఈ మేరకు15 లక్షల మేర ఆర్థిక సాయాన్ని పోగు చేశారు. ఈ నేపథ్యంలో శనివారం నాడు శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్ చేతుల మీదుగా దివంగత హెడ్ కానిస్టేబుల్ విజయ్ కుటుంబ సభ్యులకు ఈ ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్.... రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన సహచర ఉద్యోగి హెడ్ కానిస్టేబుల్ విజయ్ కుటుంబాన్ని ఆదుకోవడానికి మానవత్వంతో ముందుకు వచ్చిన శంషాబాద్ జోన్ పోలీసులను అభినందించారు. కుటుంబ పెద్దను కోల్పోతే ఆ కుటుంబం మొత్తం వీధిన పడుతుందని చెప్పారు. ఈ తరుణంలో రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కానిస్టేబుల్ కుటుంబాన్ని మానవతా దృక్పథంతో ఆదుకోవడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్క పోలీసును డీసీపీ రాజేష్ అభినందించారు. మరోవైపు విధి నిర్వహణలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ విజయ్ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు. విజయ్ కుటుంబానికి దేవుడు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ జోన్ అడిషనల్ డీసీపీ పూర్ణచంద్ర, శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్, షాద్నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ, శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ కె నరేందర్ రెడ్డి, ఆర్.జి.ఐ.ఏ ఇన్స్పెక్టర్ బాలరాజ్, ఆర్.జి.ఐ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రాచకొండ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు హయత్‌నగర్‌లో వాహన తనిఖీలు





హయత్ నగర్, జూన్ 14, (నగర నిజం): రాచకొండ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతిరోజూ సాయంత్రం 5 నుండి 7 గంటల వరకు వాహన తనిఖీలు కొనసాగుతున్నాయిని, హయత్ నగర్ లోని మదర్ డైరీ దగ్గర తనిఖీలు నిర్వహించారు.అనంతరం సిఐ పి.నాగరాజు గౌడ్ మాట్లాడుతూ...ఈ తనిఖీల ఫలితంగా ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెరిగిందని తెలిపారు. వాహనదారులు క్రమం తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్ పత్రాలు తగిన డాక్యుమెంట్స్ తీసుకెళ్లే అలవాటు పెరిగిందని చెప్పారు. హెల్మెట్ ధరించడంపై కూడా ప్రజల్లో సానుకూల మార్పు కనబడుతోందన్నారు. వాహన బీమా ప్రాముఖ్యతపై కూడా సమాచారాన్ని అందజేస్తున్నామని తెలిపారు.ఇతర కార్యక్రమాల్లో భాగంగా కాలనీలలో తిరుగుతూ ప్రజలకు ట్రాఫిక్ నియమాలు, వాహన పత్రాల ప్రాముఖ్యతను తెలియజేస్తున్నారు. అలాగే కాలనీల్లో సీసీ కెమెరాల అవసరంపై అవగాహన కూడా కల్పిస్తున్నామని తెలిపారు. సీసీ కెమెరాల వల్ల నేరాల నిరోధనలో సహాయపడుతుందని పోలీస్ అధికారులు పేర్కొన్నారు.ఈ తనిఖీలు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ సి.ఐ పి.నాగరాజ్ గౌడ్ నేతృత్వంలో ఎస్ఐ కే. వెంకట్ రెడ్డి, ఎస్సై సమత,ఎఎస్ఐ శ్రీనివాసు, బిక్షపతి,కానిస్టేబుళ్లు, మహిళా, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు రాజేశ్వరి నర్సింగ్ హెూమ్ ఆధ్వర్యంలో కుంట్లూరు శ్రీ ఇష్టకామేశ్వరి దేవాలయం సమీపంలో ఉచిత ఆర్థోపెడిక్ హెల్త్ చెకప్



ఆర్థోపెడిక్
డాక్టర్ ఎం.ఎస్ విశ్వనాథ్

హయత్ నగర్,కుంట్లూరు, జూన్ 14, (నగర నిజం):హయత్‌నగర్ రాజేశ్వరి నర్సింగ్ హెూమ్ ఆధ్వర్యంలో కుంట్లూరు శ్రీ ఇష్టకామేశ్వరి దేవాలయం సమీపంలో నేడు అదివారం నాడు ఉచిత ఆర్థోపెడిక్ హెల్త్ చెకప్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆర్థోపెడిక్ డాక్టర్ ఎం.ఎస్ విశ్వనాథ్ పర్యవేక్షిస్తున్నారు. ఆరోగ్యంపై అవగాహన పెంచే లక్ష్యంతో, ప్రజలకు మేలు చేకూర్చే ఉద్దేశ్యంతో ఈ చెకప్ నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.డాక్టర్ విశ్వనాథ్ మాట్లాడుతూ, అదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, 30 సంవత్సరాలు పైబడిన మహిళలు, పురుషులకు బొక్కపట్టుత్వం (బోన్ మినరల్ డెన్సిటీ) స్క్రీనింగ్ చెకప్ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ పరీక్షల ద్వారా ఎముకల బలహీనతను ప్రారంభ దశలోనే గుర్తించి, తగిన జాగ్రత్తలు తీసుకోవడానికి అవకాశం లభిస్తుందన్నారు.నిత్య జీవనశైలిలో శారీరక శ్రమ, పోషకాహార లోపం, వయోభారంతో ఎముకలు బలహీనపడే అవకాశం అధికమవుతుందనీ, అలాంటి పరిస్థితులను నిరోధించేందుకు ఈ పరీక్షలు ఎంతో అవసరమని ఆయన వివరించారు. ఎముకల బలానికి అవసరమైన సూచనలు, వైద్య సలహాలు కూడా చెకప్‌కు వచ్చే వారికి ఇవ్వనున్నామని చెప్పారు.ఈ అవకాశాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ విశ్వనాథ్ విజ్ఞప్తి చేశారు.

# వైద్యవిద్య ప్రవేశ పరీక్షలో ప్రతిభ చాటిన కొత్తకోట విద్యార్థి



వనపర్తి జిల్లా: నగర నిజం జూన్ 14 శనివారం రోజున విడుదలైన నీట్ 2025 మెడిసిన్ ఎంట్రన్స్ ఫలితాలలో కొత్తకోట పట్టణానికి చెందిన కొండ క్రాంతి కుమారి కొండ శ్రీనివాస్ రెడ్డి గార్ల కుమార్తె కొండ ఐశ్వర్య 720 కి గాను 600 మార్కులు సాధించి 99.93 పర్సెంటైల్ తో జాతీయ స్థాయి - ఈ డబ్ల్యూ ఎస్-కోట లో 97 వ ర్యాంక్ సాధించి ప్రతిభ చాటిందిఈ సందర్భంగా పట్టణానికి చెందిన పలువురు ఐశ్వర్యను అభినందించారు

# నిరుపేదలకు అందని ఇందిరమ్మ ఇండ్లు యువ నాయకుడు గౌనికాడి యాదయ్య



వనపర్తి జిల్లా: నగర నిజం జూన్ 14 వనపర్తి పట్టణం ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరుపేదలకు గుర్తించి ఇండ్లు మంజూరు చేయాలని శనివారం రోజున ఆరో వార్డులో సందర్శించి యువ నాయకుడు గౌనికాడి యాదయ్య మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల కోసం ఆరో వార్డు లో నిరుపేదలు సుమారు 300 మంది దరఖాస్తు చేసుకోగా కేవలం 13 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ మాత్రమే ఇచ్చారు అన్నారు.ఆరో వార్డులో చాలా మంది నిరుపేదలు ఇండ్లు లేక గుడిసెలు,రేకులు, వేసుకొని దుర్భర పరిస్థితిలో ఉన్నారు అన్నారు అలాగే ఇండ్లు కట్టుకునే స్తోమత లేక కిరాయి ఇండ్లలో ఉంటున్నారు. కొందరైతే చిన్న గదులలో పెద్ద కుటుంబాలతో ఉంటున్నారు అన్నారు.ఈ నిరుపేదల పరిస్థితిని వనపర్తి శాసనసభ్యులు అయినటువంటి తూడిమేఘరెడ్డి , వనపర్తి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తానని అన్నారు.

# రైతు నేస్తం కార్యక్రమానికి పగడ్బందీగా ఏర్పాట్లు

### పండుగ వాతావరణంలో కార్యక్రమ నిర్వహణ
### హవేలీ ఘన్పూర్ మండలం రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమ ఏర్పాట్లు
### పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ బ్యూరో /నగర నిజం, 14 జూన్ –2025మెదక్ జిల్లా. 16వ తేదీ సోమవారం హవేలీ ఘన్పూర్ మండలం రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మైక్ ఏర్పాట్లు, వీడియో కాన్ఫరెన్స్ సిస్టం రైతులకు సీటింగ్ కెపాసిటీ. సంబంధిత వివరాలను వ్యవసాయ శాఖ అధికారి వినయ్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూగౌరవ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడతారని, ఆ ప్రసారాన్ని అన్ని రైతునేస్తం కేంద్రాల్లో ప్రత్యక్ష ప్రసారం చేస్తారని తెలిపారు. ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి, అధిక సంఖ్యలో రైతులు హాజరయ్యేలా చూసి, కార్యక్రమాన్ని సముచితంగా నిర్వహించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వినయ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిస్తా హౌస్ ప్రారంభించిన ఎంపీ ఈటల రాజేందర్

### ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్



మేడ్చల్ జూన్ 13 (నగరం నిజం) మేడ్చల్ మున్సిపాలిటీ లోని మేడ్చల్ చెక్ పోస్ట్ వద్దా మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ చేతుల మీదుగా నూతనంగా నిర్మించిన పిస్తా హౌస్ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ వజ్రష్ యాదవ్, పిస్తా హౌస్ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు . పిస్తా హౌస్ నిర్వాహకులు ప్రజలకు నాణ్యమైన తిను బండారాలను విక్రయించాలని ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ మాజీ చైర్మన్లు వైస్ చైర్మన్లు మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజకవర్గంలో గర్భిణి స్త్రీలకు మెడికల్ కిట్లు పంపిణీ



కల్వకుర్తి : నగర నిజం జూన్ 14 కల్వకుర్తి అసెంబ్లీ నియోజక వర్గంలో మండలంలోని కుర్మిద్ద తండా గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లని పంపిణీ చేయడం జరిగింది. అనంతరం జంగారెడ్డి పల్లి మరి మీ వివిధ గ్రామాలలో శనివారం రోజున కిట్ల పంపిణీ చేయడం జరిగింది గర్భిణీ స్త్రీలు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు హనుమంత్ నాయక్,రాము నాయక్, లక్ష్మణ్ నాయక్, పులియ నాయక్, సేవ్య నాయక్, శక్రు నాయక్, కమలమ్మ, శాంతి, సరోజా, శోభా,ఆశ వర్కర్లు,గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# అమ్మ మాట .. అంగన్ వాడీ బాట..



**పౌష్టికాహారంతోపాటు ఆట పాటలతో నాణ్యమైన విద్య**

**అంగన్ వాడీ టీచర్ వసంత మాల**

నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 14::అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయ డానికి రాష్ట్ర మహిళాబివృద్ధి శిశుసంక్షేమ శాఖ వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. జూన్ 10 నుంచి 17వ తేదీ వరకు నిర్వహించే అమ్మమాట .. అంగన్ వాడీ బాట.. కార్యక్రమంలో భాగంగా శనివారం వికారా బాద్ జిల్లా పాత తాండూర్ లో 16వ వార్డ్ ఆపోజిట్ హరిజన్ వాడ లో అంగన్ వాడీ టీచర్ వసంత మాల అమ్మమాట.. అంగన్ వాడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పౌష్టికా హారంతోపాటు ఆట పాటలతో నాణ్యమైన విద్య అందిస్తు న్నట్లు, తల్లిదండ్రులు బడీడు పిల్లలను అంగన్వాడీల్లో చేర్పించాలన్నారు. అంగన్ వాడీ సెం టర్లో ప్రతి పిల్లవాడు అంగన్వాడీ కేంద్రాల్లోనే చదివే విధంగా పిల్లల తల్లిదండ్రులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు, గర్భిణీలు, చిన్నారులు పాల్గొన్నారు.

# సాకేత్ బిల్డర్స్ నిర్మాణాలు చేశారు

# వసతులు మరిచారు

**హెచ్ఎండిఏ నిబంధనలు పాటించలేదని ప్రశ్నిస్తే తప్పుడు కేసులు బనాయిస్తున్నారు సాకేత్ బిల్డర్స్**

**రోడ్డుకెక్కిన 200 మంది సాకేత్ ప్రణామంలో ఉండే వయోవృద్ధులు**

**సాకేత్ బిల్డర్స్ అక్రమాలపై నివాసితుల నిరసన**

**న్యాయం చేయాలి అంటూ ధర్నాకు దిగిన ఫేస్ -1 నివాసితులు**

సాకేత్ బిల్డర్స్ అక్రమాలను నిరసిస్తూ సాకేత్ భూసత్వ విల్లాల యజమానులు సాకేత్ ప్రణామం వయోవృద్ధులు సంయుక్తంగా ధర్నాకు దిగారు. సాకేత్ లో భారీ ర్యాలీ నిర్వహించి సాకేత్ కార్యాలయం ముందు ప్లకార్డులు పట్టుకొని సాకేత్ బిల్డర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నా చేశారు. ఈ సందర్భంగా సాకేత్ నివాసితులు మాట్లాడుతూ సాకేత్ బిల్డర్ చెప్పిన మాయమాటలకు విల్లాలుకొని మోసపోయామని, ప్రాజెక్టు మొదలై 14 ఏళ్లు గడిచిన సాకేత్ లో ప్రాథమిక సౌకర్యాలు అందించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. హెచ్ఎండిఏ లేఔట్ నిబంధనలను ఉల్లంఘించారని, ఈ విషయంపై సాకేత్ బిల్డర్ ను ప్రశ్నిస్తే విల్లాల యజమానులపై తప్పుడు కేసులు బనాయిస్తూ వేధిస్తున్నారని ఆరోపించారు







మేడ్చల్ జూన్ 13 (నగర నిజం)గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సాకేత్ బిల్డర్ అక్రమాలకు నిరసనగా భూ సత్వా ఫేస్ - 1 నివాసితులు , సాకేత్ ప్రణామం వయోవృద్ధులు సంయుక్తంగా శనివారం ధర్నా చేశారు . సుమారు 200. వందల నివాసితులు ర్యాలీగా వచ్చి గౌడవల్లి సాకేత్ భూ సత్వా బిజినెస్ కార్యాలయం వద్ద సమావేశమై నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సాకేత్ ప్రణామం ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్ష , కార్యదర్శులు శ్రీరంగారావు, వల్లభేంద్రరెడ్డి మాట్లాడుతూ ఫ్లాట్స్, విల్లాలు కొన్నవారికి మాయమాటలు చెప్పి కొనిపించారని , ఇస్తామన్న సౌకర్యాలు ఇవ్వలేదని అన్నారు . సాకేత్ బిల్డర్ అసంపూర్తి పనులు చేసి నివాసితులకు అపార్ట్ మెంటులోని రెండు బ్లాక్ లలోని ఫ్లాట్లను , ఫేస్-1 లోని విల్లాలను అప్పగించారని , దానిపై రేరా కోర్టుకు ఫిర్యాదు చేయగా విచారణ జరిపి ఏప్రిల్ 11 న నివాసితులకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని తెలిపారు. ఆ తీర్పులో 60 రోజుల్లోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారని , అయితే బిల్డర్ ఖర్చు లేని చిన్నచిన్న పనులు మాత్రమే చేసి చేతులు దులుపుకున్నారని నివాసితులు ఆరోపించారు. వసూలు చేసిన నిర్వహణా డబ్బులకు లెక్కలు చెప్పాలని, ఇచ్చిన హామీ మేరకు వాకింగ్ ట్రాక్ , స్విమ్మింగ్ పూల్ నిర్మాణం తదితర పనులు పూర్తిచేసి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. భూ సత్వా విల్లాల వెల్ఫేర్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు , ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ తమకు మంచినీటి సౌకర్యం, భద్రత లాంటి కనీస సదుపాయాలు కూడా కల్పించలేదని, మునిసిపల్ నీటి సౌకర్యం ఇస్తామని చెప్పి 75 వేల నుంచి లక్ష వరకు వసూలు చేసి కలుషిత నీటిని ఇస్తున్నారని ఆరోపించారు. విల్లాలు , అపార్ట్ మెంట్స్ మెయింటెనెన్స్ అధ్వానంగా ఉంటున్నాయని , నెలనెలా వసూలు చేసిన డబ్బులకు లెక్కలు అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని అన్నారు. వాడిన మురుగు నీటిని శుద్ధి చేయకుండా వదిలివేస్తున్నారన్నారు. దీనితో నివాసితులు అనారోగ్యం బారిన పడుతున్నారని చెప్పారు. శాశ్వత కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలని, హెచ్ యం డి ఏ నిబంధనల మేరకు పనులు పూర్తిచేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమపై పెట్టిన తప్పుడు కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. “రేరా తీర్పుని అమలు చేయాలి”, “క్యాంటీన్ తో చేసుకున్న ఒప్పందం - బయటపెట్టాలి”, “వసూలు చేసిన మైంటెనెన్సు సొమ్ముకు లెక్కలు చెప్పాలి “ వంటి నినాదాలతో ఉన్న ప్లే కార్డులతో వృద్ధులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వృద్ధ మహిళలు అధిక సంఖ్యలో ర్యాలీలో పాల్గొని తమ సమస్యలను విన్నవించడం విశేషం . ఈ కార్యక్రమంలో రామకృష్ణరాజు , సురేఖా రాజకుమార్ , అరుణాచలం, సవిత , ఉష తదితరులు పాల్గొన్నారు. ఇంత జరుగుతున్నా బిజినెస్ కార్యాలయం నుంచి బిల్డర్ కు సంబంధించి ఏ ఒక్కరూ బయటకు వచ్చి చూడలేదు , సమాధానం చెప్పలేదు.

**“సాకేత్” లో ఇల్లు కొనుగోలు చేసి మోసపోయాం**
**న్యాయం కోసం మా పోరాటం**
సాకేత్ భూసత్వ ఫేస్ -I గేటెడ్ కమ్యూనిటీ
సాకేత్ ప్రణామం







# హయత్ నగర్ లోక్ అదాలత్‌లో 6,057 కేసుల పరిష్కారం




హయత్ నగర్, జూన్ 14 (నగర నిజం):జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా హయత్ నగర్ కోర్ట్ సముదాయంలో ఘనంగా లోక్ అదాలత్ నిర్వహించారు. 14వ అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్ట్ పరిధిలో ఈ కార్యక్రమం జరగగా, మొత్తం 6,057 కేసులు పరిష్కరించబడ్డాయి.ఈ లోక్ అదాలత్‌ను న్యాయమూర్తి సల్మా ఫాతిమా, 7వ మెట్రోపాలిటన్ ఇంచార్జ్ మేజిస్ట్రేట్ స. హెచ్. నర్మద ఆధ్వర్యంలో నిర్వహించారు. వనస్థలిపురం ఏసీపీ కాశి రెడ్డి, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ లావణ్య కుమార్, బెంచ్ మెంబర్లు ఎన్. సంతోష్ కుమార్ గౌడ్, టి. సరిత, ఎం. శివ కుమార్, ఎస్. జయసుధ దేవి కార్యక్రమంలో కీలకపాత్ర పోషించారు.హయత్ నగర్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మోడెం ప్రభాకర్ గౌడ్, కార్యదర్శి బండి నరేష్, ఉపాధ్యక్షులు మేకల సతీష్, కోశాధికారి ఈశ్వర్ గౌడ్, సీనియర్ న్యాయవాది రామ్ మోహన్, సభ్యులు కిక్కర గోపీ శంకర్ , కోర్ట్ సూపరిండెంట్ దార రాములు, హయత్ నగర్ ఎస్ఎచ్ఓ నాగరాజు గౌడ్, అబ్దుల్లాపూర్ మెట్ ఎస్ఎచ్ఓ వి. అశోక్ రెడ్డి, వనస్థలిపురం ఎస్ఎచ్ఓ మహేష్ గౌడ్, కోర్ట్ కానిస్టేబుళ్లు, న్యాయవాదులు , కోర్టు సిబ్బంది పెద్దఎత్తున హాజరయ్యారు.ఈ లోక్ అదాలత్ ద్వారా ప్రజలకు త్వరిత న్యాయం అందించడం మరియు కేసుల భారం తగ్గించడమే లక్ష్యంగా అధికారులు సమష్టిగా కృషి చేశారు.

# ఘనంగా తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు పోతుగంటి జగ్గయ్య జన్మదిన వేడుకలు

**జగ్గయ్యను ఘనంగా సన్మానించిన గులాబీ నేతలు**





రాజేంద్రనగర్, జూన్ 14(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సిద్ధాంతి గ్రామానికి చెందినతెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పోతుగంటి జగ్గయ్య జన్మదిన వేడుకలు శనివారం నాడు ఘనంగా జరిగాయి. పోతుగంటి జగ్గయ్య జన్మదిన వేడుకలు పురస్కరించుకొని శనివారం రాత్రి సిద్ధాంతి లోని బాబు జగ్జీవన్ రామ్ భవనం వద్ద సంఘం నూతన అధ్యక్షుడు రాజారత్నం తో పాటు శంషాబాద్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చిన్న గండు రాజేందర్, వెంకట్ రెడ్డి, వీరమల్లు హనుమంతు ముదిరాజ్, భాస్కర్, స్థానిక నేతలు జీ.వై ఖన్నా, పోతుగంటి బుగ్గయ్య, రాములు తదితర నాయకులు తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు పోతుగంటి జగ్గయ్య చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శాలువా కప్పి అభినందించారు. దేవుడి ఆశీస్సులతో జగ్గయ్య నిండు నూరేళ్లు చల్లగా వర్ధిల్లాలని నాయకులు ఆకాంక్షించారు.

**బాబు జగ్జీవన్ రావు సంఘం అధ్యక్షుడు రాజా రత్నం కు సన్మానం**

మరోవైపు సిద్ధాంతి లోని బాబు జగ్జీవన్ రామ్ సంఘం నూతన అధ్యక్షుడిగా ఎంపికైన రాజారత్నం ను గులాబీ నేతలు చిన్న గండు రాజేందర్, వెంకట్ రెడ్డి హనుమంతు ముదిరాజ్ తదితరులు శాలువా కప్పి అభినందించారు.



# కష్టపడి కాదు ఇష్టపడి చదవండి

**గుత్తా సుఖేందర్ రెడ్డి**

**శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభం**





తుక్కుగూడ/నగరనిజం: విద్యార్థులు చదువును కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. తుక్కుగూడలో శనివారం నూతనంగా ఏర్పాటు చేసిన శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభోత్సవానికి గుత్తా సుఖేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో విద్యార్థులను మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యను అందిస్తున్న శ్లోక విద్యా సంస్థలను ఆయన అభినందించారు. ఆధునిక సౌకర్యాలు విశాలమైన క్రీడా స్థలాలు విశాలమైన ప్రాంగణంలో శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేశారని ఆయన వివరించారు. తల్లిదండ్రులు ఆలోచన విధానం కూడా మార్పు వచ్చిందని పిల్లలకు విద్యను అందించే విషయంలో పెద్దగా రాజీ పడడం లేదన్నారు. శరవేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్ నగర శివారు ప్రాంతాల్లో ప్రపంచ స్థాయి విద్య కోసం తల్లిదండ్రులు ఎదురు చూస్తున్నారు అని ఆయన అభిప్రాయపడ్డారు. తుక్కుగూడ ప్రాంతం మరో గచ్చిబౌలి కాబోతుంది అని గుత్తా సుఖేందర్ రెడ్డి జోస్యం చెప్పారు. శ్రీశైలం రహదారి కేంద్రంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా ఫ్యూచర్ సిటీ ఇతర ప్రాజెక్టులు ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తుందని ఆయన తెలిపారు. ఇప్పటికే శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్స్ యాజమాన్యం మూడు నాలుగు బ్రాంచీలు పెట్టి వేలాది మంది తల్లిదండ్రులు నమ్మకాన్ని చూరగొన్నారు అని ఆయన అన్నారు. మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్ రావు మాట్లాడుతూ చదువు విషయంలో పిల్లల పై ఒత్తిడి చేయవద్దని సూచించారు. పిల్లలు ఇష్టం మేరకు తల్లిదండ్రులు విద్యను ఇప్పించాలని ఆయన వివరించారు. ఉన్నత పాఠశాల విద్య తర్వాత ఇంటర్మీడియట్ స్థాయిలో కార్పొరేట్ కళాశాలలు ఒత్తిడికి గురి చేయడంతో విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దయానంద్ గుప్త, మాజీ ఎమ్మెల్యే మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి టి పిసిసి సభ్యులు సీనియర్ కాంగ్రెస్ నేత దేప భాస్కర్ రెడ్డి, టి పిసిసి ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త, మహేశ్వరం బిజెపి ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్, శ్లోక విద్యా సంస్థలు చైర్మన్ బిట్ల శ్రీనివాస్ రెడ్డి, ఎండీ చింతల సంగమేశ్వర్ గుప్త, డైరెక్టర్ తేలుకుంట్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# మిస్టర్ బేకర్స్ ప్రారంభం






హయత్ నగర్, జూన్ 14, (నగర నిజం):హయత్ నగర్ పాత రోడ్డులో భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన మిస్టర్ బేకర్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హాజరై బేకరీను ప్రారంభించారు.ఈ సందర్భంగా బేకరీ యజమానులు మహమ్మద్ ఇస్మాయిల్, మహమ్మద్ హసద్ లకు శుభాకాంక్షలు తెలియజేశారు. బేకరీ పరిసరాల్లో పరిశుభ్రత పాటిస్తూ, కస్టమర్లకు ఉత్తమ సేవలందించాలన్నారు. యువతకు ఉపాధి కల్పించే దిశగా ఈ తరహా వ్యాపారాలు ప్రోత్సహించదగినవని అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సంఘీ అశోక్, సీనియర్ నాయకుడు ఎర్రవెలి సత్యనారాయణ, మైనారిటీ నాయకుడు రఫిక్, బీజేవైఎం డివిజన్ అధ్యక్షుడు ఎర్ర ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## హయత్ నగర్ డివిజన్ పరిధిలోని ఆదిత్యనగర్ కాలనీలో

# లిటిల్ క్యాంపర్స్ ప్రీ-స్కూల్ ప్రారంభం








హయత్ నగర్, జూన్ 14, (నగర నిజం): హయత్ నగర్ డివిజన్ పరిధిలోని ఆదిత్యనగర్ కాలనీ, లెక్చరర్స్ కాలనీ వెనుకభాగంలో ఓపెన్ జిమ్ పార్క్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన లిటిల్ క్యాంపర్స్ ప్రీ-స్కూల్ ను శనివారం నాడు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం స్కూల్ ప్రాంగణాన్ని పరిశీలించి, అక్కడ ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నేటి సమాజంలో చిన్న వయసు నుంచే పిల్లలకు నాణ్యమైన విద్య అవసరమని, పిల్లల బుద్ధి వికాసానికి అనుగుణంగా పాఠ్యాంశాలు రూపొందించాల్సిన అవసరం ఉందని సూచించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భారం కాకుండా ఉండే విధంగా తక్కువ ఫీజులతో చదువు అందించాలనే యాజమాన్య ఉద్దేశాన్ని అభినందించారు. చదువు పక్కన సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వడం అవసరమని, అంతేగాక పిల్లల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించే విధంగా పాఠశాలలు పనిచేయాలని పేర్కొన్నారు. లిటిల్ క్యాంపర్స్ ప్రీ-స్కూల్ నిర్వాహకురాలు నాతి లావణ్య మాట్లాడుతూ... మా స్కూల్‌లో ప్లే గ్రూప్, నర్సరీ, జూనియర్ కేజీ, సీనియర్ కేజీతరగతులు నడుస్తున్నాయని, విద్యార్థులకు ఆటల ద్వారా నేర్పే విధానంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. పిల్లలు బోర్ కాకుండా విద్యను ఆనందంగా గ్రహించేలా వారికీ అనుకూలమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును చక్కదిద్దుకునేందుకు ఇలాంటి ఆధునిక పాఠశాలలు ఉపయుక్తంగా ఉంటాయని చెప్పారు. కార్యక్రమానికి పలువురు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రతినిధులు, విద్యాసంస్థల నిర్వాహకులు, స్థానిక నాయకులు, కాలనీవాసులు, చిన్నారులు హాజరై పెద్దఎత్తున పాల్గొన్నారు. ప్రారంభోత్సవం అనంతరం చిన్నారులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. స్కూల్ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించగా, విద్యార్థుల శ్రేయస్సు కోసం ఆశీర్వచనాలు అందించారు.





# పునరుత్పాదక శక్తి రంగంలో విశిష్ట సేవలు

## పి.వెంకట్ రెడ్డికి ఇండియన్ ఐకాన్ అవార్డు



హైదరాబాద్, జూన్ 14, (నగర నిజం): హైదరాబాద్ లోని ది పార్క్ హోటల్ లో శనివారం నాడు నిర్వహించిన "ఇండియన్ ఐకాన్ ఆఫ్ ది ఇయర్ - 2025" అవార్డు కార్యక్రమంలో పునరుత్పాదక శక్తి రంగంలో విశేష కృషి చేసిన పి వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు "ఇండియన్ ఐకాన్ ఆఫ్ ది ఇయర్ 2025" పురస్కారాన్ని అందజేశారు. అనంతరం పి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... పునరుత్పాదక శక్తి రంగం దేశ భవిష్యత్తుకు కీలకమైందన్నారు. స్వచ్ఛమైన శక్తి వనరుల ప్రోత్సాహంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని అన్నారు. పౌరులు అందరూ నవీన, పునరుత్పాదక శక్తి వనరుల వాడకాన్ని పెంపొందించేందుకు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. తన కృషిని గుర్తించి ఇచ్చిన ఈ అవార్డు తనకు ఎంతో గౌరవంగా ఉందని, ఇది మరింత బాధ్యతను గుర్తు చేస్తోందని ఆయన అన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలి

**కాంగ్రెస్ బలోపేతానికి అహర్నిశలు కృషి చేయాలి**

**రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్**

**మంత్రిని కలిసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్**



ఇబ్రహీంపట్నం, జూన్ 14 ( నగరనిజం ) : కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. మంచాల మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పేరూరి ప్రసన్న కుమార్ టీపీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఆయన శనివారం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను తమ యొక్క నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాల్లాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు. తనకు పార్టీలో రాష్ట్ర బాధ్యతలు అప్పగించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేరవేయాలని కోరారు. బీఆర్ఎస్, బీజేపీ మోసపూరిత హామీలను ప్రజలకు వివరించాలన్నారు. మోసపూరిత ఆరు గ్యారెంటీలు, 420 హామీలను ప్రజలకు వివరించాలన్నారు. పార్టీ పటిష్టత కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం అహర్నిశలు శ్రమించాలన్నారు. అనంతరం పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ.. పార్టీ తమ సేవలను గుర్తించి పీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తనపై నమ్మకంతో పార్టీ అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని తెలిపారు. పీసీసీ ఆదేశాల మేరకు నడుచుకుంటానని పేర్కొన్నారు. పార్టీని క్షేత్రస్థాయిలో ముందుకు తీసుకెళ్లేందుకు శాయ,శక్తుల కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల మాజీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచ్ సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**అర్హులైన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు**

**ఇబ్రహీంపట్నం మాజీ జెడ్పీటీసీ పొట్టి ఐలయ్య**



ఇబ్రహీంపట్నం, జూన్ 14 ( నగరనిజం ) : పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని,ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు మేలు చేకూరుతుందని ఇబ్రహీంపట్నం మాజీ జెడ్పీటీసీ పొట్టి ఐలయ్య అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని, మరో వెయ్యి ఇళ్లు అదనంగా ఇచ్చేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక కృషి చేస్తున్నారని తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు అంధించడం జరుగుతుందని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్య వైఖరీ కారణంగా అభివృద్ధి పూర్తిగా వెనకబడిపోయిందని, ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని వివరించారు. గత పదేళ్ళలో ఏ ఒక్కరికీ ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, సబ్సిడిపై వంటగ్యాస్ వంటి అనేక పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకునప్పటికి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతున్నట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలన్నదే కాంగ్రెస్ యొక్క లక్ష్యమని అన్నారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పేద ప్రజల కోసం అనునిత్యం శ్రమిస్తున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానాన్ని ఈ సందర్భంగా వారు కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని ఆయన కోరారు.

